News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :200 | ఖమ్మం | బుధవారం, ఆగస్టు 26, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఆ వ్యక్తి భారత్ వ్యతిరేకి!


- రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన అనుమతులపై కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అర్హతలేని వ్యక్తులను కలవాలనుకున్నారు
- రేవంత్‌రెడ్డిని కేంద్రం అడ్డుకుందని అనటం అర్థరహితమన్న కిషన్‌రెడ్డి
- స్పష్టమైన కారణాల వల్లే విదేశాంగశాఖ అనుమతి ఇవ్వలేదని వెల్లడి
- సీఎం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన

హైదరాబాద్

రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం, ఈ అంశంపై హైదరాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై సీఎం వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఇలాంటి విషయాల్లో రాజకీయపరమైన వ్యాఖ్యలు చేయడం, రాజకీయాలు ఆపాదించడం సరికాదన్నారు. అమెరికా పర్యటనపై సీఎం చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డిని కేంద్రం అడ్డుకుందని అనటం సరికాదన్నారు. కేంద్రం అనుమతి రాకుండానే ఆదరాబాదరాగా ముఖ్యమంత్రి పర్యటన పెట్టుకున్నారని, - మిగతా3లో

## ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ

# రుణాలపై దృష్టి



- మూసీ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- మూసీ ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలని అధికారులకు ఆదేశం
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి పెట్టాలని కమిషనర్లకు సూచన

హైదరాబాద్

మూసీ ప్రాజెక్టు ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని బోధి పెవెలియన్‌లో మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సీఎం తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌తో పాటు ఎఫ్‌టీఎల్, - మిగతా3లో



## ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

- 'దేశీయ సంస్థలకే డీఆర్‌డీఓ క్షిపణి టెక్నాలజీ'
- రాజ్‌నాథ్ సింగ్ కీలక నిర్ణయం
- డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీ బదిలీకి రక్షణ మంత్రి ఆమోదం
- దేశీయ తయారీ సామర్థ్యాలను మరింత పెంచడమే లక్ష్యం



## కులగణన ప్రశ్నలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి

- మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ
- కులగణనపై ప్రధాని మోదీకి ఖర్గే, రాహుల్ సంయుక్త లేఖ
- కులగణనలో తెలంగాణ, బిహార్ పద్ధతిని పరిగణనలోకి తీసుకోవాలని సూచన
- రెండు రాష్ట్రాల్లో కులగణనలో అనుసరించిన విధానం స్పష్టంగా ఉందన్న ఖర్గే, రాహుల్



## డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

- ప్రతి భారతీయుడు గర్వపడాలి: ప్రధాని మోదీ.. 2016లో ప్రారంభమైన యూపీఐకి పదేళ్లు
- 2025-26లో 24,162 కోట్లకు పైగా లావాదేవీలు
- 11 దేశాలకు విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ
- 2026 జులైలో రూ.29.87 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు

# ఓటర్లకు సర్ నోటీసులు



- 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు విచారణ
- ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం
- అప్పీల్ కోసం డీఈవో కార్యాలయాల్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు
- నోటీసులు, ఓటర్ల విచారణపై కీలక మార్గదర్శకాలు

హైదరాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. నోటీసులు అందుకున్న వారిని ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు ఎన్నికల అధికారులు విచారణ చేపట్టనున్నారు. నోటీసుల జనరేషన్, ప్రింటింగ్ ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి కానుంది. ఈ మేరకు నోటీసుల షెడ్యూల్, ముద్రణ, పంపిణీ, ఓటర్ల విచారణపై సీఈవో కార్యాలయం తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. సర్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వారీగా గ్రామ, వార్డు సభలు జరగనున్నాయి. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడంతో నోటీసులు అందుకునే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారులు ఈఆర్వో, బీఎల్‌వోలకు సంబంధిత సూచనలను పాటించాలంటూ ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా - మిగతా3లో



## దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉంది

- ఎస్ఐఆర్ నిర్వహించడానికి ధైర్యం, ఓటర్ల సహకారం అవసరం
- ఈసీఐ జ్ఞానేశ్ కుమార్
- ఎస్ఐఆర్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్
- ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించడానికి ఈసీకి ధైర్యం ఉండాలని వెల్లడి
- అందుకు ప్రజల నుంచి సహకారం కూడా అవసరమని అభిప్రాయం
- ఈసీకి ఓటర్ల నుంచి పూర్తి సహకారం లభించింది

## నిధుల కారణంగా ఒక్క పని కూడా ఆగకూడదు

- సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు
- నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ సమస్యల పరిష్కారానికి ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం తక్షణమే సమకూర్చేందుకు సిద్ధంగా ఉంది
- అధికారులు ప్రక్రియను పూర్తి చేసి టోకెన్లు సమర్పించండి
- నిధులు సమకూర్చే బాధ్యత మాపై వదిలేయండి



హైదరాబాద్

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం-పునర్నిర్మాణం, అటవీ అనుమతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ అవసరాల కోసం దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ ప్రక్రియలపై సమగ్రంగా సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి - మిగతా3లో

# ఓటర్లకు 'సర్' నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

తెలియజేశారు. మార్గదర్శకాల్లోని ముఖ్యాంశాలను ఓటర్లకు స్పష్టంగా వివరించాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు.

ఓటర్లకు గడువు అడిగే అవకాశం

ఓటర్ల విచారణ తేదీకి 48 గంటల్లోపే స్లిప్‌లను ముద్రించి బీఎల్‌వోల ద్వారా పంపిణీ చేసి ఆ వివరాలను యాప్‌లో నమోదు చేయాలి. నోటీసులు ఎందుకు జారీ చేశారు? విచారణకు ఏ తేదీన, ఎక్కడ హాజరు కావాలి? ధ్రువపత్రాలు ఏం తీసుకురావాలి తదితర వివరాలను ఓటర్లకు బీఎల్?వోలు స్పష్టంగా వివరించాలి. ఓటర్లు తమ ధ్రువపత్రాలను 3 వేదికల ద్వారా సమర్పించవచ్చు. ఓటరు పోర్టల్, బీఎల్‌వో యాప్, విచారణ సమయంలో నేరుగా హాజరై ఇవ్వొచ్చు.

**ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం**

నోటీసులు అందుకునే ఓటర్లు నేరుగా హాజరయ్యారా లేదా అని ఎన్నికల అధికారులు ధ్రువీకరించుకోవాలి. ఓటరుకు వివరణ ఇవ్వడానికి, ధ్రువపత్రాలను సమర్పించడానికి గడువు అడిగితే ఇవ్వాలి. ఓటర్ల తుది జాబితా ప్రకటన నాటికి నోటీసులు అందుకునే ఓటర్లపై స్పష్టమైన అవగాహన ఉండాలి. నోటీసులు అందుకునే ఓటర్లు సమర్పించే ధ్రువపత్రాలను సంబంధిత శాఖకు డీఈవోలు పంపించి ధ్రువీకరించుకోవాలి.

**ఈఆర్వో సంతృప్తి చెందకపోతే ఓటు తొలగింపు**

అన్-మ్యాపింగ్, పేరు, వయసులో దోషాలు మినహాయించి ఓటర్ల ధ్రువపత్రాలను ఈఆర్వోలు డీఈవోలకు పంపించాలి. జిరాక్స్ కాపీలు కాకుండా ఒరిజినల్ పత్రాలనే అప్‌లోడ్ చేసేలా చూడాలి. సమర్పించే పత్రాలతో ఈఆర్వో సంతృప్తి చెందకపోతే వెంటనే ఆ నిర్ణయాన్ని ఓటరుకు తెలియజేసి అదే సమాచారాన్ని ఫారమ్-7 ద్వారా అప్‌లోడ్ చేయాలి. దీన్ని గ్రామ పంచాయతీ భవనం లేదా వార్డు కార్యాలయాల్లోనే విచారణ చేపట్టి సంబంధిత ప్రదేశం వివరాలను ఓటర్లకు తెలియజేయాలి. అప్పీల్ విచారణ కోసం డీఈవో కార్యాలయాల్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ఓటర్లు



సమర్పించిన పత్రాలు, సమాచారంతో ఈఆర్వో సంతృప్తి చెందని కేసుల్లో మాత్రమే ఓటును తొలగిస్తున్నట్లు తెలపాలి.

**తొలగించిన ఓటర్ల వివరాలు చదివి వినిపించాలి**

సీఈవో సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో ముసాయిదా జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను గ్రామ సభల్లో చదివి వినిపించాలని అధికారులకు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం ఇచ్చినప్పటికీ ఏదైనా కారణంతో ముసాయిదా జాబితాలో ఓటు రాకపోతే వాటిని పరిశీలించాలని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు, సవరణల విధానం, అవసరమైన డాక్యుమెంట్లపై గ్రామ, వార్డు సభల్లో అవగాహన కల్పించాలని సీఈవో తెలిపారు. నోటీసుల జారీ వేగం పెంచాలన్నారు. వివరణ ఇవ్వాల్సిన సమయం, ప్రాంతం నోటీసులో స్పష్టంగా ఉండాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

నోటీసులు వచ్చిన నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీలకు ఇవ్వాలని తెలిపారు. రాజకీయ పార్టీలతో ప్రతీ వారం సమన్వయ సమావేశం నిర్వహించాలన్నారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని అంశాలను గ్రామ, వార్డు సభల్లో చర్చించి బీఎల్‌వో వాటిని నోట్ చేసుకోవాలన్నారు. ఓటర్లలో విశ్వాసాన్ని పెంచి ఎన్నికల ప్రక్రియపై మరింత విశ్వసనీయతను తీసుకురావాలని సీఈవో కోరారు. అదనపు సీఈవో వెంకటేశ్వర రెడ్డి, డిప్యూటీ సీఈవో జీఎస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష విరమించినా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై

# పోరాటం కొనసాగుతుంది

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 'ఫీజుల బకాయి – బీజేపీ లడాయి' పేరుతో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చేపట్టిన దీక్ష ముగిసింది. రామచందర్‌రావుకు నిమ్మరసం ఇచ్చి బీజేపీ నేత లక్ష్మణ్ దీక్ష విరమింపజేశారు. నిన్న ఉదయం 11 నుంచి ఈరోజు మధ్యాహ్నం 2 వరకు దీక్షలో పాల్గొన్నారు. దీక్ష విరమణకు వైద్యులు ఆయనను పరీక్షించినప్పుడు బీపీ 90/60కి పడిపోయింది. దీక్ష విరమించినా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు.

**బీజేపీ పోరు ఆగదు**

దీక్షా శిబిరంలో పాల్గొన్న బీజేపీ నేతలు తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ ఇక్కడ విద్యార్థులు, టీచర్లను పట్టించుకోలేదు కానీ విదేశీ విద్యాసంస్థలు తీసుకొస్తా అంటున్నారని ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసే వరకు బీజేపీ పోరు ఆగదని స్పష్టం చేశారు. దేశ ప్రజలను సీఎం రేవంత్ తప్పుదోవ పట్టిస్తున్నారని లక్ష్మణ్ విమర్శించారు. గతంలో చాలా సీఎంలకు పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వలేదని, మీ యూపీఏ ప్రభుత్వం మీ కాంగ్రెస్ సీఎంలకి ఇవ్వలేదని గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొట్టాలని చూస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి మరీ యువతను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు తెలంగాణకు రాకుండా రాహుల్ గాంధీ తప్పించుకు తిరుగుతున్నారని, 'అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు తొడుగుతా అన్నారట' అని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు.

"అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు తొడుగుతా అన్నారట. సీఎం రేవంత్ ఇక్కడ విద్యార్థులు, టీచర్లను పట్టించుకోలేదు కానీ విదేశీ విద్యాసంస్థలు తీసుకొస్తా అంటున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసే వరకు బీజేపీ పోరు ఆగదు"

**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు**



సీఎం రేవంత్ రెడ్డిపై ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత సీఎందేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. సీఎం ఒకసారి తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలని సూచించారు. 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను బీజేపీ తీసుకుందని పేర్కొన్నారు.

'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

ఫీజు బకాయిలు అందక కాలేజీలే మూత పడుతున్నాయని, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదని, కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఫీజు బకాయిలు అడిగితే బెదరించడం తప్ప సాధించిందేమిటని ప్రశ్నించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. రామచంద్రరావు దీక్షకు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వెల్లడించారు.

## హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల డ్రా తేదీలు ఖరారు

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్లకు 40,900 మంది అర్హులను గుర్తించినట్లు రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ నెల 28 నుంచి నాలుగు రోజుల పాటు లాటరీ ద్వారా ఇళ్లు కేటాయించనున్నట్లు చెప్పారు. ఇళ్లు రాని వారికి రూ.10 వేలు తిరిగి ఇస్తామని మంత్రి తెలిపారు. టవర్ల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. ఎల్బీనగర్, గోషామహల్, నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల కోసం సెప్టెంబరు 3 వరకు దరఖాస్తు చేసుకోవాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ టవర్ల నిర్మాణం, దరఖాస్తులు, లాటరీ ప్రక్రియపై సచివాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. క్యూర్‌లోని 16 నియోజకవర్గాల్లో రూ.807 కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్ల కోసం 60,720 మంది దరఖాస్తు చేశారు. దరఖాస్తుల్లో 40,900 మంది అర్హులు 19,820 అనర్హులుగా తేలినట్లు మంత్రి తెలిపారు.

**డ్రా రాకుంటే రూ.10 వేల తిరిగి ఇస్తాం**

అర్హులకు ఈ నెల 28 నుంచి 31 వరకు వివిధ ప్రాంతాల్లోని ఫంక్షన్‌హాళ్లలో దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా డ్రా ద్వారా ఇండ్లు కేటాయించనున్నారు. ఎల్ఐజీ ఫ్లాట్ల



కేటాయింపు కోసం ఈనెల 28 నుంచి 31 వరకు కోసం లాటరీ ప్రక్రియ ఉంటుంది. ఈనెల 28న కౌకూర్, పాటిగడ్డ, జల్‌పల్లి, కుల్సుంపురా, ఈనెల 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీ, బోయన్‌పల్లి, ఈనెల 29న బండ్లగూడ, నందిముసలిగుడ, ఈనెల 30న గాజుల రామారం, అంబర్‌పేట సిటీపోలీస్ లైన్స్, ఈనెల 30న గడ్డిఅన్నారం, పోచారం, ఈనెల 31న రాయదుర్గం, కేపీహెచ్‌బీ కాలనీ, ఈనెల 31న మైలార్‌దేవ్‌పల్లి, రెడ్ హిల్స్‌లో ఇళ్లకు లాటరీ నిర్వహించనున్నారు. ఇళ్లు రాని వారికి రూ.10 వేల తిరిగి ఇవ్వనున్నట్లు చెప్పారు.

**ఆత్మగౌరవంతో జీవించే అవకాశం**

ఎల్బీనగర్, గోషామహల్, ముషీరాబాద్, చంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తుల గడువు సెప్టెంబరు 3తో ముగియనుంది. ఒక్కో నియోజకవర్గంలో 480 చొప్పున ఫ్లాట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పేదలకు అపార్టుమెంట్‌లో ఒక ఫ్లాటు ఇవ్వడం కాదని, ఒక కుటుంబానికి నగరంలో విలువైన ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ఇందిరమ్మ టవర్ల లక్ష్యమని మంత్రి తెలిపారు.

**ఏడాదిలోగా లబ్ధిదారులకు ఇళ్లు**

లబ్ధిదారులకు కేటాయించే ఇంటి వరకు సుమారు 60 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఉంటుందని మంత్రి అన్నారు. స్థలం ఉచితంగా ఇవ్వడంతో పాటు రిజిస్ట్రేషన్, రూ.5 లక్షల సబ్సిడీ ప్రభుత్వమే ఇస్తోందనిన్నారు. లబ్ధిదారుడు రూ.6 లక్షలు నాలుగు విడుతల్లో చెల్లించే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల టవర్లకు కేపీహెచ్‌బీ కాలనీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లాంఛనంగా ప్రారంభించారు. ఏడాదిలోగా లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించనున్నట్లు మంత్రి తెలిపారు.

## ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి

బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణపై స్పష్టమైన విధానం తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. భూసేకరణలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు. మూసీ ప్రాజెక్టు రెండో దశకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

**తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి సారించాలి**

మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం వెంటనే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల కోసం తక్కువ వడ్డీకి రుణాల సమీకరణపై దృష్టి పెట్టాలని జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్కుకు మరింత ప్రచారం కల్పించాలన్నారు. టీడీఆర్‌పై ప్రతీ వారం సమీక్ష జరగాలని సీఎం స్పష్టం చేశారు. సమీక్షలో ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, సర్ఫరాజ్ అహ్మద్, ఆర్వీ కర్ణన్, వినయ్?కృష్ణా రెడ్డి, సృజన, నారాయణ రెడ్డి, మను చౌదరి, నరసింహ రెడ్డి, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

## నిధుల కారణంగా ఒక్క పని కూడా ఆగకూడదు

-మొదటిపేజీ తరువాయి

ఈ అంశాలపై ప్రత్యేకంగా సమీక్షించారని, నిధుల కొరత కారణంగా రాష్ట్రంలోని ఏ సాగునీటి ప్రాజెక్టు పనులూ నిలిచిపోకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని మంత్రి తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల పరిష్కారానికి ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం తక్షణమే సమకూర్చేందుకు సిద్ధంగా ఉంది. అధికారులు ప్రక్రియను పూర్తి చేసి టోకెన్లు సమర్పించండి. నిధులు సమకూర్చే బాధ్యత మాపై వదిలేయండని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సంబంధిత అవసరాలకు దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే తొలి విడతలో సుమారు రూ.1,056 కోట్లు, అనంతరం మరో రూ.1,500 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సంబంధిత పెండింగ్ ప్రక్రియలను రాబోయే నెల నుంచి నెలన్నర వ్యవధిలో గణనీయంగా పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అవసరమైన ప్రతిపాదనలు, అవార్డులు, టోకెన్ల ప్రక్రియలో ఎటువంటి జాప్యం జరగకుండా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. "మీరు ప్రక్రియ పూర్తి చేయండి... టోకెన్లు సమర్పించండి. డబ్బులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది. నిధుల కారణంగా ఒక్క పని కూడా ఆగకూడదు" అని మంత్రి స్పష్టం చేశారు. పీడీ ఖాతాలో కాదు...ప్రభుత్వం నిధులు విడుదల చేసి జిల్లా ఖాతాలకు పంపించడంతోనే బాధ్యత పూర్తయినట్లు భావించరాదని ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను హెచ్చరించారు. డబ్బులు కలెక్టర్ పీడీ ఖాతాలోనో, మరో ప్రభుత్వ ఖాతాలోనో ఉండిపోతే నిధులు విడుదల చేసిన ప్రయోజనం ఏముంటుంది? భూమి కోల్పోయిన రైతు, నిర్వాసిత కుటుంబం చేతికి పరిహారం చేరినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు" అని స్పష్టం చేశారు.

జిల్లా, భూసేకరణ కార్యాలయాలకు చేరిన నిధులను అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు వెంటనే బదిలీ చేయాలని ఆదేశించారు. భూసేకరణలో ప్రభుత్వ విజయాన్ని ఖాతాల్లో ఉన్న నిధులతో కాకుండా భూములు కోల్పోయిన వారికి వాస్తవంగా అందిన పరిహారంతోనే కొలుస్తామని స్పష్టం చేశారు. రాబోయే మూడేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసం దాదాపు 40 వేల ఎకరాల భూసేకరణ అవసరమవుతుందని, ఇందుకు సుమారు రూ.6,150 కోట్లు అవసరమవుతాయని అంచనా వేసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,000 కోట్లకు పైగా నిధులు వివిధ భూసేకరణ కార్యాలయాలు, జిల్లా ఖాతాల్లో వివిధ దశల్లో ఉండి పంపిణీ కావాల్సి ఉందని సమీక్షలో వెల్లడైంది.

**రోజూ కొన్ని నిమిషాలు భూసేకరణకే కేటాయించండి**

ప్రతి జిల్లా కలెక్టర్ రోజూ కొన్ని నిమిషాలు భూసేకరణ పురోగతిని వ్యక్తిగతంగా సమీక్షించాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, భూసేకరణ అధికారులు, నీటిపారుదల ఇంజినీర్ల మధ్య తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.చీఫ్ ఇంజినీర్లు కూడా తమ బాధ్యతను కేవలం సాంకేతిక అంశాలకే పరిమితం చేసుకోకుండా, భూసేకరణ నుంచి ఆర్అండ్ఆర్, అటవీ అనుమతుల వరకు ప్రతి అంశంలో చొరవ చూపాలని సూచించారు. అవార్డులు పూర్తయిన వెంటనే మ్యూటేషన్, ఎన్‌కంబ్రెన్సుల తొలగింపు, సేకరించిన భూమిని అధికారికంగా నీటిపారుదల శాఖకు అప్పగించడం వంటి ప్రక్రియలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని కలెక్టర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను ఆదేశించారు.

## ఆ వ్యక్తి భారత్ వ్యతిరేకి!

-మొదటిపేజీ తరువాయి

అమెరికా పర్యటనలో అర్హతలేని వ్యక్తులను కలవాలని రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు.



**రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదు**

రేవంత్‌రెడ్డి గతంలో అమెరికా, లండన్, ఇతర దేశాల పర్యటనలకు కేంద్రం అనుమతి ఇచ్చిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈసారి స్పష్టమైన కారణాల వల్లే విదేశాంగశాఖ అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తన పర్యటనపై రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదన్నారు.

న్యూయార్క్ మేయర్ మమ్దానీని కలవాలని రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయని కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి, తనస్థాయికి తగిన వారితో చర్చించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. విదేశాలకు వెళ్లకుండా, కేవలం అధికారులను పంపించి కూడా పెట్టుబడులు సాధించవచ్చని కిషన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

"న్యూయార్క్ మేయర్ మమ్దానీ, పాక్ అనుకూల, ఇండియాపై విషం చిమ్మే వ్యక్తి. భారత ప్రధాని మోదీని ఉగ్రవాదితో పోల్చిన వ్యక్తి మమ్దానీ. న్యూయార్క్‌లో హిందువులు నిర్వహించుకొనే పండగలపై ఆంక్షలు పెట్టిన వ్యక్తి మమ్దానీ. భారత్, హిందూ వ్యతిరేకి అయిన మమ్దానీతో సమావేశం ఎందుకు?"

**అప్పట్లో మోదీని అడ్డుకున్నారు**

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొందరు సీఎంల విదేశీ పర్యటనలకు అనుమతి ఇవ్వలేదని కిషన్‌రెడ్డి అన్నారు. 2005లో గుజరాత్ సీఎంగా మోదీ అమెరికా పర్యటనను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకున్నదని గుర్తుచేశారు. కేవలం పరిపాలనాపరమైన కారణాలతోనే అప్పట్లో విదేశాంగశాఖ అనుమతి ఇవ్వలేదని చెప్పారు.

"విదేశాంగశాఖ అనుమతి ఇవ్వకపోవడానికి రాజకీయాలు ఆపాదించటం సరికాదు. విదేశాల్లో మన సీఎంలు ఎవరిని కలుస్తారు, వాటితో దేశానికి ఏం ప్రయోజనం అనేది విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుంది. మన దేశ విదేశాంగ విధానాన్ని బట్టే కేంద్రం అనుమతి ఇస్తుంది"

**సింగరేణి దుబారా ఖర్చులు తగ్గించాలి**

సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపులపైనా కిషన్‌రెడ్డి స్పందించారు. సింగరేణి సంస్థకు ఒడిశాలోని నైనీ కోల్‌బ్లాక్ ఇప్పించామన్నారు. తాడిచర్ల-2 గనులు, భద్రాద్రి జిల్లాలోని కోయగూడెం బ్లాక్-3 కూడా సింగరేణికి ఇచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. గతంలో ప్రైవేటు సంస్థకు ఇచ్చిన ఒప్పందాన్ని రద్దు చేసి సింగరేణికి ఇప్పించామని తెలిపారు. సింగరేణి సంస్థలో దుబారా ఖర్చులు తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. సింగరేణికి చెల్లించాల్సిన రూ.55 వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం త్వరగా చెల్లించాలని కోరారు. "కోయగూడెం బ్లాక్‌కు గతంలో వేలం జరిగితే సింగరేణి పాల్గొనకుండా నాటి సీఎం కేసీఆర్ అడ్డుకున్నారు. వేలంలో సింగరేణి పాల్గొనకపోవడంతో కోయగూడెం బ్లాక్ ప్రైవేటు వ్యక్తి చేతికి వెళ్లింది. ఇప్పుడు కోర్టులో సమస్య పరిష్కారం అయ్యి మళ్లీ సింగరేణికే దక్కింది. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిపోయిందని, కొత్త బ్లాక్‌లు దక్కించుకుంటేనే సంస్థ మనుగడ"

## కొర్లబోడు తండాలో మెగా ప్లాంటేషన్





**సి కె న్యూస్ ప్రతినిది:**రఘునాథ పాలెం మండలం: కొర్లబోడు తండా లో సర్పంచ్ భూక్యా చిన్నయ్య నాయక్ ఆధ్వర్యంలో మెగా ప్లాంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలు పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి సిరిగిరి రూపదేవి,ఉపసర్పంచ్ బాణోత్ భీమ్ల నాయక్, మాజి గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా వెంగల్, వనసేవక్ భూక్యా కృష్ణ, గ్రామాధిపిక హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఎమ్మెల్యే గారిని మర్యాద పూర్వకంగా కలిసిన మల్దకల్ సర్పంచ్



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన మల్దకల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ యు చిట్టెమ్మ గోపాల్ మరియు వార్డ్ మెంబర్లు వార్డ్ మెంబర్స్ తిమ్మప్ప రమేష్ ఎర్నాకి మల్దకల్ బజారన్న ఉప్పరి శీను ఎరుపుల తిమ్మప్ప బూడిది నర్సింలు బోస్కే రాజు పెద్ద కర్రెప్ప ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దపల్లి అజయ్, నరేందర్, నాయకి మధు, తిమ్మప్ప, ఉప్పరి నారాయణ, కృష్ణమూర్తి, వెంకటేష్, ముక్కరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటిన

గ్రామ సర్పంచ్ పి. వినోద్ కుమార్...






**మల్దకల్ ఆగస్టు25:**ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటాలి – సర్పంచ్ వినోద్ కుమార్ పిలుపు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం ఎల్కూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచు పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పి. వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతిలో మనిషి మనుగడకు చెట్లు ఎంతో అవసరమని అన్నారు. చెట్ల వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించడంతో పాటు వర్షాలు సక్రమంగా కురుస్తాయని, భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ప్రపంచంలో చెట్లను నాటడం, వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా ఒక్క మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్టును నాటడమే కాదు, దానిని బిడ్డలా పెంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.

గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు తమ వంతు కృషి చేస్తామని, ఎల్కూర్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని తెలిపారు. చెట్లు లేకపోతే భవిష్యత్తులో మానవ మనుగడకే ప్రమాదమని హెచ్చరించారు.

# చర్ల గార్లపాడును 'వన ప్రకృతి'గా మారుస్తాం...

**సర్పంచ్ జి. రాముడు.**

**మల్దకల్ ఆగస్టు 25 :**చర్ల గార్లపాడు (గ్రామీణ):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వన రక్ష' కార్యక్రమం ద్వారా చర్ల గార్లపాడు గ్రామాన్ని ఒక సుందరమైన వన ప్రకృతిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని గ్రామ సర్పంచ్ జి. రాముడు స్పష్టం చేశారు. మంగళవారం మండల పరిధిలోని చర్ల గార్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

గ్రామ సర్పంచ్ జి. రాముడు, పంచాయతీ కార్యదర్శి (సెక్రెటరీ) ప్రభావతి స్వయంగా పాల్గొని ఈ హరిత చొరవకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోని ఖాళీ స్థలాలు, రోడ్లకు ఇరువైపులా పచ్చదనం పరిఢవిల్లేలా మొక్కలను నాటినట్లు తెలిపారు.

ప్రజల భాగస్వామ్యంతోనే పచ్చదనం:

గ్రామం ప్రకృతి అందాలతో అలరారాలంటే కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మొక్కలను కాపాడుకోవాలని, తద్వారా రాబోయే రోజుల్లో చర్ల గార్లపాడు గ్రామ రూపురేఖలను పచ్చదనంతో మార్చవచ్చని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందితో పాటు గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# మధిరలో పచ్చదనం పరిమళించాలి





**మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత**

**మధిర ఆగస్టు 25(సికె న్యూస్) ప్రతినిధి :**మధిర లో వన మహోత్సవ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మన నేలను, గాలిని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలని, దాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా భావితరాలకు అందించే గొప్ప కానుకగా భావించాలని కోరారు. మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆమె స్వయంగా పాల్గొని మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటి అనంతరం 4వార్డ్ లో మొక్కల పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ,చెట్లు మన ప్రాణవాయువుకు మూలాధారమని, పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు కనీసం ఒక మొక్కనైనా నాటి,దాన్ని కంటికి రెప్పలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర పట్టణాన్ని పచ్చటి హరిత వనంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యమిస్తోందని,నాటిన ప్రతి మొక్కను పరిరక్షించే బాధ్యతను స్థానిక ప్రజలను కలుపుకొని యంత్రాంగం ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. పచ్చదనం పెంపొందించడంలో మధిర పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెడతామని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రకృతిని ప్రేమిస్తూ, ప్రభుత్వ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములయ్యే ప్రతి పౌరుడికి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. సామ్యూల్ పాల్, వైస్ ఛైర్మన్ కోన ధని కుమార్, కౌన్సిలర్లు,అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లూరు గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి



**మధిర ఆగస్టు 25(సికె న్యూస్)ప్రతినిధి,**

మధిర మండలం ఇల్లూరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఇల్లూరు గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఈరోజు జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి, గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఇంటికి ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచాలని సర్పంచ్ చేకూరి ఆదిలక్ష్మి గ్రామ ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, వీఓ సీత, చైర్మన్ నిర్మల జ్యోతి, ఈజీఎస్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా




**సీకే న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాదు:**విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం స్థానిక బొక్కల్‌గూడ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషతో కలిసి ఆయన నూతన అదనపు తరగతి గదులను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

అనంతరం కళాశాల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలను నాటి నీరు పోశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేకంగా జిల్లా అకడమిక్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి, తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అత్యధికంగా 1,200 మంది విద్యార్థులతో నాలుగు మీడియాలలో విద్యాబోధన సాగుతున్న ఈ కళాశాల జిల్లాకే తలమానికమని కొనియాడారు. అసంపూర్తిగా ఉన్న మొదటి అంతస్తులోని నాలుగు నూతన గదులను ఖర్చుకు వెనుకాడకుండా పూర్తి చేసి నేడు ప్రారంభించడం ఎంతో సంతోషకరమన్నారు.

విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కళాశాలలోనే ఉండి ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా అభ్యసించాలని సూచించారు. తరగతులకు క్రమం తప్పకుండా హాజరైతేనే సబ్జెక్టులపై పూర్తి పట్టు లభిస్తుందని, తద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. అలాగే, కళాశాలలో అందుబాటులో ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (×ఫీ) ద్వారా నీట్, ఎంసెట్ వంటి ఉన్నత స్థాయి పోటీ పరీక్షలకు అవసరమైన డిజిటల్ కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించి, కళాశాలకు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, విద్యతోనే భవిష్యత్ ఉందని, అధ్యాపకులను గౌరవించి సలహాలు సూచనలు పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఒక్కో మొక్క చొప్పున నాటి సమీక్షించాలని అన్నారు.

అనంతరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమంటో లను కలెక్టర్, అతిథులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డీఐఈవో గణేష్ జాదవ్, డీఎంబ్ల్యూవో కలీం, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు సుచిక, సుష్మా, సంజయ్, జీవన్, ఇతర అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీలర్ వద్ద రైతుల పేర్లు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి,



**ఆగస్టు 25 (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ చేగుంట రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో రైతులకు ఎఫ్ ఎఫ్ ఎస్ (ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్) ఆప్ పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులకు ఈ ఎఫ్ ఎఫ్ ఎస్ ఆప్ లో ఉన్న టెక్నికల్ ఇష్యూస్ గురించి వారి సందేహాలు నివృత్తి చేయడం జరిగింది.

ప్రభుత్వం సన్న వడ్ల బోనస్ ప్రకటించిన 7 సన్న వరి రకాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. రైతులు ప్రభుత్వం ప్రకటించిన 7 సన్న వరి రకాలు ఏ డీలర్ వద్ద కొనుగోలు చేస్తే వారి దగ్గరికి వెళ్లి ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని తెలపడం జరిగింది.

డిజిటల్ క్రాప్ సర్వే లో భాగంగా ప్రతి గ్రామంలో ఒక ప్రైవేటు వాలంటీర్ నీ నియమించి వారిచే డిజిటల్ క్రాప్ సర్వే చేయించడం జరుగుతుంది. వాలంటీర్ మీ యొక్క పంట పొలాలు సర్వే చేసేటప్పుడు ప్రతి ఒక్క రైతు మీ యొక్క పొలాల దగ్గర ఉండి పంట వివరాలు ఖచ్చితంగా నమోదు చేసుకోవాలి. ఈ పంట వివరాల ఆధారంగానే పంటల కొనుగోలు చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు మాధవి, కళ్యాణి, రమణ, రేణుక, రైతులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్టీయూ లక్ష్యం



- ఉపాధ్యాయుల హక్కుల సాధనకు పీఆర్టీయూ నిరంతర పోరాటం
- 183 మంది సభ్యులతో పెద్దేముల్ పీఆర్టీయూకు ప్రత్యేక గుర్తింపు
- నూతన అధ్యక్షురాలిగా ఎం.విజయలక్ష్మి..ప్రధాన కార్యదర్శిగా గోబ్ర్యా నాయక్
- నూతన కార్యవర్గానికి బాధ్యతలు.. సమన్వయంతో ముందుకు సాగాలి
- సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న మహాధర్నా విజయవంతం చేయాలి
- పీఆర్టీయూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, ఆగస్టు 25:** ఉపాధ్యాయుల సమస్యలు, హక్కుల పరిరక్షణతో పాటు పెండింగ్‌లో ఉన్న బకాయిల సాధన కోసం పీఆర్టీయూ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని పెద్దేముల్ మండల పీఆర్టీయూ నూతన అధ్యక్షురాలు ఎం. విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోబ్ర్యా నాయక్ అన్నారు. ఉపాధ్యాయులు తమ సమస్యలను ఎప్పటికప్పుడు సంఘం దృష్టికి తీసుకురావాలని, మండల స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. సోమవారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్‌లో పెద్దేముల్ మండల పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం తాజా మాజీ అధ్యక్షుడు పోల నవీన్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తాజా మాజీ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్‌రెడ్డి గత రెండేళ్లలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేసిన కృషి తదితర అంశాలతో కూడిన ప్రగతి నివేదికను సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం సంఘ కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై సభ్యులు చర్చించారు.

**మహిళకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం**

నూతన అధ్యక్షురాలు ఎం. విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గోబ్ర్యా నాయక్ మాట్లాడుతూ.. పెద్దేముల్ మండల పీఆర్టీయూ శాఖకు అధ్యక్షురాలిగా మహిళకు అవకాశం లభించడం గర్వకారణమన్నారు. వికారాబాద్ జిల్లాలోనే మండల స్థాయిలో అధ్యక్షురాలిగా మహిళకు అవకాశం దక్కడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని విజయలక్ష్మి పేర్కొన్నారు. తమపై నమ్మకం, అభిమానంతో నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణతో పాటు పెండింగ్ బకాయిల సాధన కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. సంఘాన్ని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు. గతంలో వివిధ పదవుల్లో పనిచేసిన సంఘ నాయకులు, బాధ్యులు, కార్యవర్గ సభ్యులు నూతన పాలకవర్గానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. పెద్దేముల్ మండల పీఆర్టీయూలో సభ్యులుగా ఉన్న 183 మంది ఉపాధ్యాయులు సైనికుల్లా పనిచేస్తూ నూతన కార్యవర్గానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

**నూతన కార్యవర్గానికి అభినందనలు**

తాజా మాజీ అధ్యక్షుడు పోల నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బి. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు సంఘ సభ్యత్వం తీసుకుని సంఘ బలోపేతానికి సహకరించాలని కోరారు. గత రెండేళ్లుగా తమకు అవకాశం కల్పించి ఉపాధ్యాయులకు సేవ చేసే అవకాశం ఇచ్చిన కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేసి పీఆర్టీయూకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**ఉపాధ్యాయుల హక్కుల కోసం పీఆర్టీయూ పోరాటం**

పీఆర్టీయూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి దోమ అమర్నాథ్ మాట్లాడుతూ.. పీఆర్టీయూ సభ్యత్వం తీసుకున్న ఏ ఒక్క ఉపాధ్యాయుడికీ అన్యాయం జరగకుండా సంఘం అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి ఉపాధ్యాయుల సమస్యలు, హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న సంఘం పీఆర్టీయూ అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల శ్రేయస్సు, అభ్యున్నతి కోసం సంఘం నిరంతరం పనిచేస్తోందన్నారు. శిశు సంరక్షణ సెలవుల పెంపు అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఉపాధ్యాయుల టెట్ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి చేసిన కృషిని వారు గుర్తు చేశారు. అలాగే ఈహెచ్ఎస్ సమస్య పరిష్కారానికి సుమారు 650 ఆసుపత్రుల్లో 2,000 రకాల జబ్బులకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకునేందుకు పీఆర్టీయూ కృషి చేస్తోందన్నారు.

పీఆర్టీయూ చీటికిమాటికి ఉపాధ్యాయులను రోడ్లపైకి తీసుకువచ్చే సంఘం కాదని, అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వంతో చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి సభ్యుడు సంఘానికి కట్టుబడి ఉండాలని, పీఆర్టీయూ సభ్యులంతా ఒక కుటుంబంలా ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.

**సెప్టెంబర్ 1 మహాధర్నాను విజయవంతం చేయాలి**

పెద్దేముల్ మండల పీఆర్టీయూ శాఖ 183 మంది సభ్యులతో జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగిన మండల శాఖగా నిలిచిందని జిల్లా నాయకులు పేర్కొన్నారు. నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఉపాధ్యాయ సమస్యలపై గళమెత్తాలని సూచించారు. సీపీఎస్ రద్దు కోసం సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఉపాధ్యాయుల మహాధర్నాకు జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నిక**

అనంతరం పెద్దేముల్ మండల పీఆర్టీయూ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి ఘనంగా సన్మానించారు.

నూతన అధ్యక్షురాలిగా ఎం. విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా గోబ్ర్యా నాయక్, అసోసియేట్ అధ్యక్షులుగా బి. నర్సిరెడ్డి, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా కే. సంగీత, ఉపాధ్యక్షులుగా బి. శివకుమార్, సి. సురేష్, మహిళా ఉపాధ్యక్షులుగా బి. రాధిక, అంబిక, కార్యదర్శులుగా పి. రమేష్, ఎం.డి. అల్తాఫ్, మహిళా కార్యదర్శులుగా పి. పుష్పలత, యూ. శాంతి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని పలువురు ఉపాధ్యాయులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు డి. వెంకట్రామ్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ద్యావరి నరేందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ మాసపత్రిక సంపాదకవర్గ సభ్యుడు బాకారం జైపాల్‌రెడ్డి, పెద్దేముల్ మండల విద్యాధికారి పి. నర్సింగ్‌రావు, జీహెచ్ఎంలు అక్క మాదేవి, కే. జోజప్ప, గొట్లపల్లి మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ పి. గాయత్రి, సంఘ బాధ్యులు, నాయకులు, వివిధ మండలాల పీఆర్టీయూ నాయకులు బాబ్యానాయక్, ఊరడి లక్ష్మయ్య, మాణిక్యం, మల్లేశం, రాధ, రవీందర్ ,రవికాంత్‌రెడ్డి, గంజి బందెప్ప, ఆంజనేయులు లతో పాటు పలువురు ఉపాధ్యాయులు, పీఆర్టీయూ సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జాగ కోసం జర్నలిస్టుల జంగ్

- ఏన్కూరులో కదం తొక్కిన కలం
- జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ఉద్యమబాట




**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఆగస్టు 25 2026:** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఏన్కూరు మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల జర్నలిస్టులు పాదయాత్రకు ఘన స్వాగతం పలికి సంఘీభావం ప్రకటించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర ఉత్సాహభరితంగా కొనసాగింది.

తూతక్క లింగన్నపేట నుంచి పాదయాత్ర కొనసాగింది. మండలంలోని జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాదయాత్రలో పాల్గొని జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్‌కు మద్దతు తెలిపారు.

జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వాలను కోరుతున్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్లకు, రాజకీయ పార్టీలకు అతీతంగా జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

పాదయాత్రలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అవసరమైతే భవిష్యత్‌లో చేపట్టే ఆందోళనల్లోనూ పాల్గొంటామని తెలిపారు.

అనంతరం పాదయాత్ర ఏన్కూరు తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. అక్కడ సంబంధిత తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావుకు వినతిపత్రం సమర్పించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లాలని కోరారు. కేవలం ప్రభుత్వ పరమైన ప్రక్రియకే పరిమితం కాకుండా ప్రత్యేక చొరవతో సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం అవసరమైతే జైలు భరో కార్యక్రమానికైనా సిద్ధంగా ఉన్నామని యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. ఈ పాదయాత్ర ప్రభుత్వానికి, రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా కాదని, జర్నలిస్టుల సమస్యను పాలకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు చేపట్టిన ప్రజాస్వామ్య పోరాటమని తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్టులు పోరాటాలు చేస్తున్నారని, ఇకపై సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ సాగిన పాదయాత్రకు మండలంలో మంచి స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి వడివడిగా అడుగులు

- 15 నియోజకవర్గాల్లో టెండర్ ప్రక్రియ పూర్తి
- అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలో ఈ నెల 27 నుంచి 30 వరకు పారదర్శకంగా లక్కీడ్రా
- మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ



**సి కె న్యూస్ ప్రతినిధి:** హైదరాబాద్ మహా నగరంలోని క్యూర్ పరిధిలో సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసిందని పేదవాడికి కూడా నగరంలో సొంత ఇల్లు ఉండాలని, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి గారి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు తెలిపారు.

మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పురోగతి, లబ్ధిదారుల ఎంపిక, లక్కీ డ్రా నిర్వహణ, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్ల ప్రక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి గారు తెలిపారు.

ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు.

27వ తేదీన రాయదుర్గం, కెపిహెచ్‌బి కాలనీ, మైలార్‌దేవరపల్లి, రెడ్ హిల్స్, 28న కౌకూర్,పాటిగెడ్డ,జల్‌పల్లి, కుల్సుంపుర, 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కోలనీ, బోయన్‌పల్లి, బండ్లగూడ (ఎల్‌ఐజి కాలనీ), నందిముసలిగుడ, 30వ తేదీన గాజుల రామారం, అంబర్ పేటలోని సిటీపోలీస్ లైన్స్, గడ్డిన్నారం, ఆర్‌డబి క్వార్టర్స్, పోచారం (ఎల్‌ఐజి కాలనీ)లో లక్కీడ్రా నిర్వహిస్తారని మంత్రి గారు తెలిపారు.

**మరో నాలుగు నియోజకవర్గాల్లో స్థలాల ఎంపిక:**

క్యూర్ పరిధిలో కొత్తగా మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని తెలిపారు .ఒక్కో నియోజకవర్గంలో 480 ఇళ్ల చొప్పున మొత్తం 1,920 ఇళ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో హయత్‌నగర్ గ్రామంలోని అమంగల్, గోషామహల్ నియోజకవర్గంలోని నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గంలోని జమిస్తాన్‌పూర్ (ఆర్టీసీ క్వార్టర్స్), చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడలో (ఫలక్‌నుమా సమీపంలో) ఇళ్లు నిర్మించేందుకు వీలుగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నాలుగు నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన ప్రజలు ఇందిరమ్మ టవర్స్ కోసం సెప్టెంబర్ 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాలకు వర్తింపజేసిన నిబంధనలే ఈ కొత్త దరఖాస్తులకూ వర్తిస్తాయన్నారు

ఇందిరమ్మ టవర్స్ ప్రత్యేకత కేవలం అపార్ట్‌మెంట్‌లో ఒక ఇల్లు ఇవ్వడంలోనే లేదని నగరంలో విలువైన భూమిపై ఒక కుటుంబానికి శాశ్వత ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతిపాదిత ఫ్లాట్ విస్తీర్ణం 525 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ షేర్ విధానంలో సుమారు 20--25 గజాల భూమిని లబ్ధిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నామని ప్రాంతాన్ని బట్టి లబ్ధిదారులకు అందే భూమి విలువ రూ.60 లక్షల నుంచి రూ.కోటికి పైగా ఉండనుందన్నారు.

ఇంత విలువైన ఆస్తిని పేద కుటుంబానికి అందించడంతో పాటు, ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల పూర్తి సబ్సిడీ అందిస్తోందని లబ్ధిదారుడి వాటా కేవలం రూ.6 లక్షలు మాత్రమే, అది కూడా నాలుగు విడతల్లో చెల్లించే విధంగా అవకాశం కల్పించామన్నారు. జీవితాంతం అద్దె ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి నుంచి ఒక పేద కుటుంబాన్ని బయటకు తీసుకువచ్చి, నగరంలోనే సొంతింటి యజమానిగా నిలబెట్టడమే ఇందిరమ్మ టవర్స్ లక్ష్యమన్నారు.

## తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎస్టీల సంక్షేమ కమిటీ సమావేశం హైదరాబాద్ అసెంబ్లీ హాలులో నిర్వహించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొన్నారు.



**సి.కె.న్యూసు.ప్రతినిధి.ఆదిలాబాద్** రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, ఉపాధి, గృహ వసతి, మౌలిక వసతులు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించడం సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా సాగింది. సమావేశంలో గిరిజన ప్రాంతాల్లో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించడంతో పాటు, అర్హులైన ఎస్టీ లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా అనే అంశంపై చర్చించారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. అలాగే గిరిజన గ్రామాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్యా సంస్థలు, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. బోథ్ నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల సమస్యలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. గిరిజనులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఎస్టీల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, గిరిజన ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో చర్చించారు. గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి శాసనసభ కమిటీ ద్వారా అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరవ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ గారు, గౌరవ మంత్రి శ్రీధర్ బాబు గారు తదితరులు ఉన్నారు.

## నాగలవంచ గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నాగులవంచ గ్రామంలో ఘనంగా వణోత్సవం కార్యక్రమాన్ని నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో
నాగులవంచ నుంచి చొప్పకట్లపాలెం పోయే రామసముద్రం కట్ట రోడ్లో మొక్కలను రోడ్డుకు ఇరువైపుల నాటి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారులి
ఈ కార్యక్రమంలో నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి శ్రీనివాసరావు ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్లి
గ్రామపంచాయతీ కార్యదర్శి బుద్దే చిరంజీవి గ్రామ వార్డు మెంబర్లు ఈజీఎస్ సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆదిలాబాద్ జిల్లా పద్మశాలి సంఘం నూతన నాయకులకు ఘన సన్మానం




**సి కె న్యూస్ . బజార్హత్నూర్** ఆదిలాబాద్ జిల్లా పద్మశాలి సంఘం నూతన ఉపాధ్యక్షులుగా ఎన్నికైన అందే ప్రకాష్, సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన గోలి శ్రీనివాస్ లను బజార్హత్నూర్ మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి వారిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జిల్లాలోని పద్మశాలి బంధువుల సంక్షేమానికి, సంఘం బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం సభ్యులు, ఎస్ గణేష్, ఏ శ్రీనివాస్, ఏ అశోక్, పి రాజు, టీ దయాకర్, కే సాయికృష్ణ, జే నర్సయ్య, యం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మొక్కలు నాటిన మత్కేపల్లి సర్పంచ్ శ్రీమతి కంచం ద్రౌపతి .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక వన మహోత్సవం లో భాగంగా మత్కేపల్లి గ్రామపంచాయతీ నందు పందిళ్ళపల్లి నుండి మత్కేపల్లి వరకు గల నూతన రహదారిలో మొక్కలు నాటడం జరిగింది. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సర్పంచ్ తెలియజేశారు
ఈ ప్రత్యేక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జ్ కంచం కోటేశ్వరరావు, పాలకవర్గం సభ్యులు వలమల వెంకటరామయ్య, పంచాయతీ కార్యదర్శి, డ్వాక్రా సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది మరియు కూలీలు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరార్థం రాష్ట్ర ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు ఈ రోజు చింతకాని మండలం నేరడ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు రేషన్ సేవలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోట ముత్తయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరావు జిపిఓ వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి అర్జున్ షేక్ సొందు దోమకొండ గోవిందు షేక్ ఈసు వంకాయలపాటి రామయ్య షేక్ హుస్సేన్ మియా పగిళ్లపల్లి గోవిందా పెద్ద వెంకయ్య షేక్ దస్తగిరి షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారులి

# రైతుల పంటలను కాపాడేందుకు సాగర్ నీరు విడుదల చేయాలి

- మహా ధర్నాను జయప్రదం చేయండి
- హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి



**గరిడేపల్లి: సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
సాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగు చేస్తున్న రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే సాగునీటిని విడుదల చేయాలని హుజూర్‌నగర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసి కీలక దశలో ఉన్న సమయంలో సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు అనుకూలంగా లేకపోవడం, బోర్లు, బావుల్లో నీటిమట్టాలు పడిపోవడంతో సాగర్ ఎడమ కాలువ నీటిపైనే వేలాది మంది రైతులు ఆధారపడి ఉన్నారని తెలిపారు. సకాలంలో నీరు అందకపోతే రైతులు పెట్టిన పెట్టుబడులు, పంటలు రెండూ నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.
రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని, వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పంటలు ఎండిపోయి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.
రైతు డిమాండ్ల సాధన కోసం నేడు నేరేడుచర్ల ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గరిడేపల్లి మండలంలోని రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో సర్వారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, పెండెం ధనయ్య గౌడ్, బండ్ల గోపాల్, కానుగ నగేష్, పెండెం వినోద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పలుమురుసులో ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత బూట్ల పంపిణీ...



**వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం....**

**గట్టు మండలం ఆగస్టు 25:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తప్పలుమురుసు
గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడడమే లక్ష్యంగా తప్పలుమురుసు గ్రామంలో సర్పంచ్ ఆశీర్వాదం మంగళవారం నాడు రెండు కీలక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత బూట్ల పంపిణీతో పాటు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'మన వృక్షం' మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.
గ్రామ సర్పంచ్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
విద్యార్థులకు ఆసరా.. ఉచిత బూట్ల పంపిణీ
పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం సర్పంచ్ ఆశీర్వాదం, గ్రామ పెద్దలు కలిసి నిరుపేద విద్యార్థులకు ఉచితంగా బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఆత్మవిశ్వాసంతో పాఠశాలకు హాజరయ్యేలా చూడటానికే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. దాతలు, గ్రామ పెద్దల సహకారంతో పాఠశాల అభివృద్ధికి మరిన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.
పచ్చదనమే లక్ష్యంగా 'మన వృక్షం'
ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు గ్రామంలో 'మన వృక్షం' పేరిట విస్తృతంగా మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శి (సెక్రటరీ) పర్యవేక్షణలో రోడ్లకు ఇరువైపులా, ప్రభుత్వ స్థలాలలో నీడను, పండ్లను ఇచ్చే మొక్కలను నాటారు. నాటిన ప్రతి మొక్కను రక్షించే బాధ్యతను వార్డు మెంబర్లు, గ్రామ యువత పంచుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

## చింతకాని లో మెగా ప్లాంటేషన్ డే

- మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ కిలారు మనోహర్ బాబు




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని గ్రామపంచాయతీ పరిధిలో మెగా ప్లాంటేషన్ లో భాగంగా ఈరోజు ముత్యాలమ్మ గుడి నుండి నేరడ ఎన్ఎస్పి కాలువ వరకు రోడ్డు కు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది.
మొక్కలు నాటకమే కాకుండా వాటి యొక్క సంరక్షణ కూడా చూసుకోవాలని చెట్ల నుండి మనకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని మనోహర్ బాబు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోలా ఉమారాణి సెక్రటరీ,రమేష్ బాబు,టెక్నికల్ అసిస్టెంట్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి వేణు, వివో లు,ఉపాధి హామీ కూలీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాయుకుంట తండాలో ఘనంగా పీవీసీ రేషన్ కార్డుల పంపిణీ...



**గట్టు, ఆగస్టు 25:**జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం వాయుకుంట తండా గ్రామ ప్రజలకు ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పీవీసీ (ప్లాస్టిక్) రేషన్ కార్డులను మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కేతావత్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత పారదర్శకంగా నిర్వహించబడింది. గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సంక్షేమ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ నాయక్ స్వయంగా పాల్గొని, అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.
ఈ సందర్భంగా సర్పంచ్ కేతావత్ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనేదే తమ ప్రభుత్వ ఆశయమని పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన కాగితపు కార్డులు త్వరగా పాడైపోతుండటంతో, లబ్ధిదారుల సౌకర్యార్థం ప్రభుత్వం అధునాతన పీవీసీ కార్డులను ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు. గ్రామంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క అర్హుడికి ఈ కార్డులు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.
ప్రభుత్వం అందిస్తున్న ఈ స్మార్ట్ రేషన్ కార్డులు చాలా మన్నికైనవిగా, సులభంగా తీసుకెళ్లేలా ఉన్నాయని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమకు సకాలంలో రేషన్ కార్డులు అందేలా కృషి చేసిన సర్పంచ్ వెంకటేష్ నాయక్‌కు మరియు అధికారులకు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రేషన్ డీలర్లు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పొద్దుటూరు గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ మొగిలి కృష్ణయ్య.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగంగా పొద్దుటూరు గ్రామంలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నుంచి చింతకాని పోయే రోడ్లో మొక్కలను రోడ్డుకు ఇరువైపులా నాటి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల
పుల్లయ్య గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా గారు గ్రామ వార్డు నెంబర్లు ఈజీఎస్ సిబ్బంది ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం



**ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వెన్నెల :** గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు రాయినిగూడెం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణ అందించాలని సంకల్పంతో తాటి చెట్లు ఈత చెట్లు నాటారు
తాటి ఈత చెట్లు గ్రామీణ జీవన విధానంతో ముడిపడి ఉన్న విలువైన వృక్షాలు ఇవి పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో పాటు గ్రామీణ ప్రాంతాల జీవవైవిద్యానికి ఎంతో ఉపయోగపడతాయి ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా గ్రామసర్పంచ్ గుండు రామాంజిగౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిలుపునిచ్చారు మొక్క నాటుదాం పచ్చని రాయినిగూడెం నిర్మిద్దాం అనే లక్ష్యంతో మన వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ వెన్నెల గ్రాజూ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ కార్యదర్శి సునీత ఈసీ సుజాత డాక్టర్ జుట్టుకొండ సుష్మ ఎక్సైజ్ కానిస్టేబుల్స్ బి గురవయ్య బి శ్రీనివాస్ వీరస్వామి ఆశావర్కర్లు తది తరులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న, ఆరు డి ఏ లను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి,

- టి ఈ జె ఏ సి ఆధ్వర్యంలో
- ధర్నాను విజయవంతం చేయాలి,
- టిఆర్టిఎఫ్ అధ్యక్షులు జగన్ లాల్ వెల్లడి



**ఆగస్టు 25 (సీ కే న్యూస్) చేగుంట** :ఈనెల 27 ధర్నాను విజయవంతం చేయండి టిఈజెఏసి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తు న్న ధర్నా కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ లు రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ సిస్టం తీసుకురావాలని మరియు పి ఆర్ సి మరియు పెండింగ్ లో ఉన్న ఆరు డి ఏ లను వెంటనే ప్రకటించాలని ఈహెచ్ ఎస్ లోని లోపాలను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమానికి ఉద్యోగ ఉపాధ్యాయులందరూ కూడా హాజరు కావాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది,

ఈ కార్యక్రమంలో టీఈజెఏసి నాయకులు చేగుంట ఎమ్మార్వో బాల లక్ష్మి, ఆర్ఐ విజయ్ భరత్ రెడ్డి, ఎంపీడీవో సిబ్బంది విజయ్, టిఆర్టిఎఫ్ అధ్యక్షులు జగన్ లాల్, యుటిఎఫ్ అధ్యక్షులు బాల పోచయ్య, ఎస్ టి యు అధ్యక్షులు పెంటా గౌడ్ పిలుపునిచ్చారు,

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

- గ్రామ సర్పంచ్ కేతేపల్లి నరసయ్య ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మేకల మల్లారెడ్డి



**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం లో అంగరంగ వైభవంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అని గ్రామ సర్పంచ్ కేతేపల్లి నరసయ్య ఉపసర్పంచ్ మేకల మల్లారెడ్డి అన్నారు గ్రామస్తులతో కలిసి ప రెడ్డిగూడెం గానుగబండ ప్రధాన రహదారిపై మొక్కలు నాటారు ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షణ ధ్యేయంగా పని చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలోసర్పంచ్ కేతిపల్లి నర్సయ్య ఉప సర్పంచ్ మల్లారెడ్డి కార్యదర్శి రేణుక ఉపాధి హామీ మెట్లు పావని ఉపాధి హామీ కూలీలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పెబ్బేరులో రంగ రంగ వైభోగంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ...



**పెబ్బేరు మున్సిపాలిటీ ఆగస్ట్ /25 ( సి కే న్యూస్ )** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణవాసులు బోనం కుండలతో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సంప్రదాయబద్ధంగా బోనం కుండలను తీసుకుని ఆలయానికి చేరుకుని పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని ఆశీస్సులు పొందారు.గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా కోళ్లను జట్కా పద్ధతి ద్వారా అమ్మవారికి సమర్పించినట్లు హిందూ జాగృతం సభ్యులు తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఈ జట్కా పద్ధతిని పాటిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

అలాల్ పద్ధతికి బదులుగా జట్కా పద్ధతినే పాటించాలని హిందూ జాగృతం సభ్యులు భక్తులకు సూచించారు. ఈ మేరకు పోచమ్మ దేవాలయం వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి భక్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ గ్రామ పెద్దలు, హిందూ జాగృతం సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాల ఉత్సవంతో పోచమ్మ దేవాలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడింది.ద

## ఓటాయి (గామంలో ఘనంగా వనమహాత్సవం




**కొత్తగూడ సికె న్యూస్ (పతినిధి:దుర్గం మురళి** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరోజు రమాదేవి గారు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి వివిధ రకాల మొక్కలు అనగా రావి,నేరేడు, కానుగ, వేప, బాదం మొక్కలను నాటినారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరోజు రమాదేవి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వన మహోత్సవం కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం కోసం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్య కరమైన వాతావరణం ను అందించడం కొరకే ఈ కార్యక్రమం కావున ప్రతి ఒక్కరు బాధ్యతగా ఒక మొక్కను నాటి సంరక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వన ప్రేమి, ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ పులుసం సాంబయ్య, ఉపాధ్యాయ బృందం అజ్మీరా కోటేశ్వర్, భూక్యా దశరథ్ కుమార్, భూక్యా రమేష్, పినబోయిన శ్యామల,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సిబ్బంది నిబద్ధతతో, నిజాయితీతో విధుల నిర్వహణ చేపట్టాలి.



- విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను సక్రమంగా అమలు చేయాలి
- మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.
- సమాజంలో పోలీసు వ్యవస్థ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలా విధులను నిర్వర్తించాలి.
- పోలీస్ స్టేషన్ రికార్డులను, సిబ్బంది పనితీరు పరిశీలన.
- సిబ్బంది ప్రతి ఒక్కరు కష్టపడుతూ, నిజాయితీతో విధులను నిర్వర్తించాలి అని సూచన.
- నేరేడిగొండ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

**సీకే న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్** :జిల్లా వ్యాప్తంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. మంగళవారం ఉదయం నేరడిగొండ పోలీస్ స్టేషన్ సందర్శించి సిబ్బంది చేస్తున్న విధులపై పోలీస్ స్టేషన్లో నమోదవుతున్న కేసుల వివరాలను, కేసుల పరిశోధనపై చేసిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పోలీసు కు కేటాయించిన గ్రామాన్ని సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకుని ఆసాంఘిక కార్యకలాపాలు గంజాయి, గుడుంబా, మట్కా నిర్వహించకుండా చూడాలన్నారు. ఎలాంటి సమాచారమైనా నేరుగా సంబంధిత పోలీసు అధికారులకు అందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పూర్తిగా పరిశీలించి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల స్థితిగతులపై ఆరా తీశారు. సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీ నిబద్ధతతో విధుల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరికి జవాబుదారీతనం మరియు క్రమశిక్షణ, సమయపాలన, తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. సమాజంలో పోలీసు వ్యవస్థకు ఉన్నత స్థానాన్ని కల్పించే విధంగా విధులను నిర్వర్తిస్తూ ఆదిలాబాద్ జిల్లా పోలీసు కీర్తిని పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఉండే ప్రతి ఒక్క సిబ్బందికి సమానమైన విధులను కేటాయించేలా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా ప్రతిరోజు సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ఫిర్యాదు వచ్చిన వెంటనే గ్రామానికి కేటాయించిన పోలీసు అధికారిని విచారణ నిమిత్తం కేటాయించి బాధితులకు సరైన సమయంలో న్యాయం చేకూర్చే విధంగా చూడాలన్నారు. పిటిషన్ మేనేజ్మెంట్ పై సిబ్బంది ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బ్లూ కోర్ట్, డైల్ 100/112 విధులను ప్రతివారం పర్యవేక్షిస్తూ మండల పరిధిలో ఎలాంటి మైనర్ డ్రైవింగ్, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. మండలంలో ముఖ్యంగా గంజాయి లేకుండా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది సమాజ శ్రేయస్సుకై కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. రాత్రిపూట గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఫింగర్ ప్రింట్ పరికరాన్ని ఉపయోగించి అనుమానితుల్ని, నేరస్థులను వేలిముద్రలను సేకరించి పరిశీలించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు సి ఈ ఐ ఆర్ ద్వారా ఫిర్యాదులను నమోదు చేస్తూ బాధితులకు భరోసాని అందించాలని తెలిపారు. సిబ్బంది కి ఎలాంటి సమస్యలున్న తెలియజేయాలన్నారు. నూతన సిబ్బంది సీనియర్ల వద్ద పోలీస్ స్టేషన్లో ఉండే విధులను రికార్డుల నిర్వహణను నేర్చుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేయాలని సూచించారు. అదేవిధంగా కుప్టి బ్రిడ్జిపై ఏర్పడిన గుంత కారణంగా వాహన రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన మరమ్మత్తులు చేసి తిరిగి బ్రిడ్జిని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ రూరల్ సిఐ సిహెచ్ రమేష్, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమరచింత పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ



**సీకే న్యూస్ ప్రతినిధి -- వనపర్తి జిల్లా:**అమరచింత, ఆగస్టు 25: శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ అన్నారు.

ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని అమరచింత పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని సమీక్షించి పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గంజాయి, మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

జూరాల డ్యాంకు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రద్దీ సమయాల్లో పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు.

సీసీటీఎన్ఎస్, టీఎస్-కాప్, ఈ-సాక్ష్య, సైబర్ క్రైమ్ పోర్టల్ తదితర సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ గిరిబాబు, సీఐ శివకుమార్, ఎస్సై స్వాతి, డీసీఆర్‌బీ ఎస్సై తిరుపతిరెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాలి



### టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు పిలుపు

**సీకే న్యూస్ ఖమ్మం జిల్లా ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఏన్కూరు ఆగస్టు 26 2026:** ఉపాధ్యాయ, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రేపు కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి డీఎస్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఏన్కూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండో వేతన సవరణ సంఘం అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ మహాధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని నాగేశ్వరరావు కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బి. రామ్‌చంద్, ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య, కల్లూరు మండల అధ్యక్షుడు ఆదినారాయణ, కోశాధికారి కృష్ణ నాయక్, శంకర్రావు, రాఘవరావు, హతీరామ్, భావ్‌చంద్, సింగ్య, జరపల పుల్లయ్య, శ్రీదేవి, శ్యాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీలిపల్లి గ్రామంలో ఘనంగా వన మహోత్సవం...

మొక్కలు నాటిన సర్పంచ్, ఎంపిడిఓ...



**మల్దకల్ ఆగస్టు 25:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నీలిపల్లి గ్రామం లో

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందులో భాగంగానే గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించామని స్థానిక నాయకులు, అధికారులు పేర్కొన్నారు. మంగళవారం నీలిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డీకే. శ్రీదేవి ఆంజనేయులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (వీణా) ఆంజనేయులు రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ, మండల కార్యదర్శి, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గ్రామంలోని ప్రధాన వీధుల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మీలాద్ - ఉన్ - నబీ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి.

- కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి .
- అవాంఛనీయ ఘటనలకు తావు ఇవ్వరాదు.
- సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా.
- కొత్తూరు పోలీస్ స్టేషన్ లో శాంతి సంఘం సమావేశం.

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 25** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని మిలాద్-ఉన్ - నబీ పండగను పూర్తిస్థాయిలో శాంతియుతంగా పరస్పర గౌరవభావంతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కొత్తూరు సీఐ నాగార్జున రెడ్డి సూచించారు. కొత్తూరు పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన శాంతి సంఘం సమావేశంలో సిఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారాలు, విద్వేష పూరిత సందేశాలపై ప్రత్యేక నిఘ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజల భద్రత సామరస్య పరిరక్షణ విషయంలో పోలీసులకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. భద్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మిలాద్ - ఉన్ - నబీ పండుగ సందర్భంగా శాంతి, భద్రత నిర్వహణ విషయంలో పోలీస్ శాఖ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ పికెటింగ్, రాత్రివేళలో గస్తీ, సీసీ కెమెరాలు పర్యవేక్షణ వంటి చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో, మతవిద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులను తప్పుడు ప్రచారాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వెంటనే ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ప్రజల భద్రత సామజిక పరిరక్షణకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత యిచ్చే అంశం అని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఇవ్వకుండా సమన్వయంతో పని చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన తెలిపారు.మిలాద్ -ఉన్ - నబీ పండుగ సందర్భంగా చేపట్టే ర్యాలీని శాంతి, సహనం తో నిర్వహించు కోవాలని అయన సూచించారు. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ పెద్దలు,




నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెంజర్ల పాఠశాలలో మొక్కలు నాటిన కొత్తూర్ ఎంపీడీవో

- పెంజర్ల లో ఘనంగా వనమహోత్సవం
- నూతన ఎంపీఓ స్వాతిని సన్మానించిన
- సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్

**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 25 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో వెంజర్ల గ్రామంలో వనమహోత్సవంలో భాగంగా కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సిహెచ్ అరుంధతి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యాన్ని వివరించారు. చెట్లు మానవాళి మనుగడకు అత్యంత అవసరమని ఎంపీడీవో సిహెచ్ అరుంధతి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సర్పంచ్ జగన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ



వెంకట్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గౌస్,ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి, వార్డు సభ్యులు రాముట్ల రాములు,ఆకనపల్లి మాధవి, ఆర్బాస్,కే మైబుజ్జి,జైపాల్, ప్రధాన ఉపాధ్యాయులు రఘుపతి రెడ్డి,అంగన్వాడీలు ఇందిరమ్మ,జ్యోతి,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ప్రసన్న లత,మోనాలిసా, గ్రామస్తులు సహదేవ్,శేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమాజం రిపోర్టర్ శ్రావణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

నిర్వహించిన స్థానిక రిపోర్టర్స్





**ఆగస్టు 25 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల్ తెలంగాణ సమాజం రిపోర్టర్ సబ్బని శ్రావణ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్‌తో శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, వారు తన మీ కుటుంబంతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని అలానే జర్నలిజం రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల జర్నలిస్టులు కర్రె రవి, మొజామిల్, అన్నం మహేష్, ప్రకాష్, కొండి శ్రీనివాస్, దేవేందర్, సతీష్, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటాయి గ్రామంలో ఘనంగా వనమహోత్సవం



**కొత్తగూడ సికె న్యూస్ ప్రతినిధి:దుర్గం మురళి** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరోజు రమాదేవి గారు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో కలిసి వివిధ రకాల మొక్కలు అనగా రావి,నేరేడు, కానుగ, వేప, బాదం మొక్కలను నాటినారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరోజు రమాదేవి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వన మహోత్సవం కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం కోసం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్య కరమైన వాతావరణం ను అందించడం కొరకే ఈ కార్యక్రమం కావున ప్రతి ఒక్కరు బాధ్యతగా ఒక మొక్కను నాటి సంరక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వన ప్రేమి, ఆంగ్ల ఉపాధ్యాయులు డాక్టర్ పులుసం సాంబయ్య, ఉపాధ్యాయ బృందం అజ్మీరా కోటేశ్వర్, భూక్యా దశరథ్ కుమార్, భూక్యా రమేష్, పినబోయిన శ్యామల,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రాజుపేట గ్రామపంచాయతీలో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం




**సికే న్యూస్ ప్రతినిధి రాజుపేట:** గ్రామాన్ని పచ్చదనంతో, పరిశుభ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజుపేట గ్రామ సర్పంచ్ బానోత్ మహేష్ పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ మహేష్ మాట్లాడుతూ గ్రామ రహదారుల వెంట పెద్ద ఎత్తున మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు.

కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఉప సర్పంచ్, సొల్లిపురం ప్రభాకర్ రెడ్డి, రాములు, జానిమియా, కీనేరా మహేష్, లక్ష్మి, దేశిరం,పంచాయతి సెక్రెటరీ ముత్తారవు ,ఫీల్డ్ అసిస్టెంట్ బానోత్ రమేష్,సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. "పచ్చదనం పెంచుదాం -- రాజుపేటను హరిత గ్రామంగా తీర్చిదిద్దుదాం" అని సర్పంచ్ బానోత్ మహేష్ పిలుపునిచ్చారు.

# విద్యార్థుల ముఖాల్లో 'యూనిఫాం' వెలుగులు

- నాణ్యమైన వస్త్రం.. ప్రత్యేక శ్రద్ధతో కుట్టింపు
- స్వయం సహాయక సంఘాల మహిళలతో యూనిఫాంల తయారీ
- 32,580 మంది విద్యార్థులకు ఇప్పటికే పంపిణీ
- కొత్త యూనిఫాంలపై విద్యార్థుల్లో ఆనందం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** కొత్త యూనిఫాం.. కొత్త ఉత్సాహం.. కొత్త ఆత్మవిశ్వాసం. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ ఏడాది అందిస్తున్న యూనిఫాంలు వారి ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తున్నాయి. అత్యుత్తమ నాణ్యత కలిగిన వస్త్రాన్ని సమకూర్చడంతో పాటు, కుట్టింపులోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో యూనిఫాంలు నాణ్యత, సౌకర్యం, ఆకర్షణలో ప్రత్యేకంగా నిలుస్తున్నాయి.

నాణ్యతకు పెద్దపీట:

ఈ ఏడాది విద్యార్థుల యూనిఫాంల కోసం మంచి నాణ్యత కలిగిన వస్త్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. వస్త్రం ఎంపిక నుంచి యూనిఫాం కుట్టింపు వరకు ప్రతి దశలో నాణ్యతకు ప్రాధాన్యం ఇచ్చారు. విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా సరైన కొలతలు, చక్కటి ఫిట్టింగ్‌తో యూనిఫాంలను కుట్టిస్తున్నారు. కొత్త యూనిఫాంలు ధరించి పాఠశాలలకు వస్తున్న విద్యార్థులు వాటి నాణ్యతపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

"యూనిఫాం చాలా బాగుంది.. వస్త్రం నాణ్యంగా ఉంది.. వేసుకుంటే సౌకర్యంగా ఉంది" అంటూ విద్యార్థులు ఆనందంగా చెబుతున్నారు. ఉపాధ్యాయులు కూడా యూనిఫాంల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

మహిళా సంఘాల చేతుల్లో..

యూనిఫాంల తయారీలో స్వయం సహాయక సంఘాల మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. తమ కుట్టు నైపుణ్యంతో విద్యార్థుల యూనిఫాంలను నాణ్యతతో తయారు చేస్తున్నారు. విద్యార్థుల కొలతలకు అనుగుణంగా కుట్టడంతో పాటు ఫిట్టింగ్, కుట్టుపని నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.

దీంతో ఒకవైపు విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు అందుతుండగా.. మరోవైపు గ్రామీణ మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు లభిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం చేపట్టిన కార్యక్రమంలో మహిళా సంఘాల భాగస్వామ్యం స్ఫూర్తిదాయకంగా మారింది.

68,387 మంది విద్యార్థులకు లక్ష్యం:

జిల్లాలో మొత్తం 68,387 మంది విద్యార్థులకు యూనిఫాంలు అందించాల్సి ఉండగా, ఇప్పటి వరకు 34,850 యూనిఫాంల కుట్టింపు పూర్తయింది. 32,580 యూనిఫాంలను ఇప్పటికే విద్యార్థులకు అందజేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, సాంఘిక సంక్షేమ, గిరిజన, బీసీ సంక్షేమ విద్యా సంస్థల్లో 20,634 మంది విద్యార్థులకు గాను 19,850 యూనిఫాంల కుట్టింపు పూర్తై, 19,580 యూనిఫాంలు పంపిణీ చేశారు. జెడ్పీ, ప్రభుత్వ, లోకల్ బాడీ పాఠశాలల్లో 43,775 మంది విద్యార్థులకు యూనిఫాంలు అందించాల్సి ఉండగా, ఇప్పటివరకు 15 వేల యూనిఫాంల కుట్టింపు పూర్తై, 13 వేల యూనిఫాంలు పంపిణీ చేశారు.

ఒక యూనిఫాం.. ఎన్నో మార్పులు:

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం అందించడం ద్వారా వారిలో సమానత్వం, ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం పెరుగుతున్నాయి. కొత్త యూనిఫాం ధరించి పాఠశాలకు రావడం విద్యార్థుల్లో పాఠశాల పట్ల మరింత ఆసక్తిని పెంచుతోంది.

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మార్గదర్శకత్వం లో డిఆర్డిఏ.–సెర్ప్, విద్యాశాఖ, సంక్షేమ శాఖలు, స్వయం సహాయక సంఘాల మహిళలు సమన్వయంతో పనిచేస్తూ యూనిఫాంల కుట్టింపు, పంపిణీ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

విద్యార్థుల ఆనందమే విజయానికి కొలమానం:

నాణ్యమైన వస్త్రం.. ప్రత్యేక శ్రద్ధతో కుట్టింపు.. మహిళా సంఘాల భాగస్వామ్యం.. విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వు. ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది పాఠశాల యూనిఫాం కార్యక్రమం విద్యార్థుల సంక్షేమం, మహిళా సాధికారతను కలిపిన ఒక విజయగాథగా నిలుస్తోంది.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

గ్రామ సర్పంచ్ పూనెం సంధ్యా రాణి ఉపసర్పంచ్ గోగు పవన్ కళ్యాణ్



**గంగారం సికె న్యూస్ ప్రతినిధి :** దుర్గం మురళి గంగారం మండల పరిధిలో ఉన్న దుబ్బగూడెం లో అంగరంగ వైభవంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అని గ్రామ సర్పంచ్ పూనెం సంధ్యా రాణి ఉపసర్పంచ్ గోగు పవన్ కళ్యాణ్ అన్నారు గ్రామస్తులతో కలిసి దుబ్బగూడెం (గామ పంచాయతీ లో ప్రధాన రహదారిపై మొక్కలు నాటారు ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షణ ధ్యేయంగా పని చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ గామపంచాయతీ కార్యదర్శి మంజుల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రేపు జరగబోయే పండుగను శాంతియుతంగా జరిగేటట్లు చూడాలి.




**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఆగస్టు 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో.

మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా వలిగొండలో పీస్ కమిటీ సమావేశం

రేపు అనగా 26.08.2026 రోజున మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని వలిగొండ మండలంలోని హిందూ, ముస్లిం మతపెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు శాంతి కమిటీ సభ్యులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి శ్రీ ఎం. రవి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, రామన్నపేట హాజరై, మిలాద్ ఉన్ నబీ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సోదరభావం, పరస్పర గౌరవం మరియు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మతపెద్దలు మరియు ప్రజలను కోరారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడకుండా, పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. అలాగే ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

ఈ పీస్ కమిటీ సమావేశాన్ని వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ ఏ. శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో హిందూ, ముస్లిం మతపెద్దలు మరియు సంబంధిత శాంతి కమిటీ సభ్యులు పాల్గొని, పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

స్టేషన్ హౌస్ ఆఫీసర్, వలిగొండ పోలీస్ స్టేషన్.

# నేతివానిపల్లిలో వన మహోత్సవం మొక్కలు నాటిన సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్...





**మల్దకల్ ఆగస్టు 25 :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం నేతివానిపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనం పెంపొందించడమే ధ్యేయంగా మండల పరిధిలోని నేతువానిపల్లి గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. గ్రామంలోని వాల్మీకి విగ్రహం సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ వెంకటేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని చెట్లుగా మార్చే వరకు సంరక్షించాలని ఆమె గ్రామ ప్రజలను కోరారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ బి. నరేష్ నాయుడు ఉప సర్పంచ్ మునినాయక్ పాల్గొని మాట్లాడుతూ.గ్రామాన్ని హరిత గ్రామంగా మార్చడానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ మరియు మున్సిపాలిటీ కార్మికులు, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు.

# రామమ్మపేటలో వైభోగంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ...



**పెబ్బేరు మున్సిపాలిటీ ఆగస్ట్ /25 ( సి కే న్యూస్ )** పెబ్బేరు మండలం రామమ్మపేట గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణవాసులు బోనం కుండలతో అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా భక్తులు సంప్రదాయబద్ధంగా బోనం కుండలను తీసుకుని ఆలయానికి చేరుకుని పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని ఆశీస్సులు పొందారు.. ఈ మేరకు పోచమ్మ దేవాలయం వద్ద బ్యానర్లు ఏర్పాటు చేసి భక్తులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో రామమ్మపేట గ్రామ పెద్దలు, సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బోనాల ఉత్సవంతో పోచమ్మ దేవాలయ పరిసరాలు భక్తులతో వైభవంగా మార్మోగింది...

# పెద్దతండలో వన మహోత్సవం.

- మొక్కలు నాటిన సర్పంచ్ నారియా నాయక్...





**మల్దకల్ ఆగస్టు25:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పెద్ద తాండ పర్యావరణ పరిరక్షణ మరియు గ్రామాన్ని హరితమయంగా మార్చడమే లక్ష్యంగా పెద్దతండ గ్రామ పంచాయతీ పరిధిలో వన మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ నారియా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ హరిత యజ్ఞంలో గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు మరియు వివిధ పార్టీల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా మొక్కలు నాటారు.

గ్రామంలోని ప్రధాన రహదారుల ఇరువైపులా, ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మరియు ఖాళీ స్థలాలలో నీడను, పండ్లను ఇచ్చే వివిధ రకాల మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నారియా నాయక్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను ఒక బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి వృక్షాలుగా మార్చే వరకు ప్రతి పౌరుడు శ్రద్ధ వహించాలని కోరారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం అందించడమే ఈ వన మహోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలు మరియు కార్యకర్తలు సర్పంచ్ పిలుపునకు స్పందిస్తూ, నాటిన ప్రతి మొక్కను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. గ్రామాన్ని ఆదర్శవంతమైన పచ్చని గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని కార్యకర్తలు తెలిపారు.

# జీవో 97ని వెంటనే రద్దుచేసి పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలి

- విద్యార్థుల పక్షాన నిలిచినందుకు అక్రమ కేసులా?
- బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పై పెట్టిన కేసును బేషరతుగా ఉపసంహరించుకోవాలి
- బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి ఆగస్టు 25:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలో పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చేలా ఉన్న 'జీవో 97'ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని బీజేపీ కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థుల పక్షాన నిలబడి న్యాయపోరాటం చేస్తున్న నాయకులపై ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

విద్యార్థుల హక్కుల కోసం గళమెత్తినందుకు బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పై కక్షసాధింపు చర్యల్లో భాగంగా పెట్టిన కేసులను ప్రభుత్వం వెంటనే, బేషరతుగా ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై, విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడే గొంతులను అక్రమ కేసులతో అణచివేయలేరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవితకు స్పష్టమైన భరోసా కల్పించేంత వరకు బీజేపీ వారి పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న

చిట్టెం లక్ష్మీకాంత రెడ్డి బీజేపీ కొదుర్గు మండల అధ్యక్షుడు, కంచుకోట మహేష్ బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు, గంగాధర్ హాజిపల్లి గ్రామ ఉపసర్పంచ్, కృష్ణ యాదవ్, హనుమంత్ బీజేపీ నాయకులు, మహేష్ శివ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడమే కాదు.. వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలి...




- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- పర్యావరణ పరిరక్షణతోనే వేగవంతమైన అభివృద్ధి
- పచ్చదనం పెరిగితే వర్షపాతం, పర్యావరణ సమతుల్యత మెరుగుపడుతుంది
- స్తంభాద్రి ప్రకృతి వనం (వెలుగుమట్ల అర్బన్ పార్కును) ఆహ్లాదకరమైన రిక్రియేషన్ ప్రదేశంగా అభివృద్ధి చేయాలి
- స్తంభాద్రి అర్బన్ పార్కులో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** మొక్కలు నాటడమే కాకుండా వాటి మనుగడ, సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.స్తంభాద్రి ప్రకృతి వనం (వెలుగుమట్ల) అర్బన్ పార్కులో మంగళవారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌తో కలిసి పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రస్తుతం వన మహోత్సవ కార్యక్రమాల్లో మొక్కలు నాటడంపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నామని, అయితే వాటి మనుగడ, సంరక్షణపై కూడా అంతే శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. మొక్క నాటిన ప్రతి ఒక్కరూ దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.అడవుల నరికివేత, పచ్చదనం తగ్గిపోవడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయని మంత్రి తెలిపారు. పసిఫిక్ మహా సముద్రం ఇంతగా వేడెక్కిన పరిస్థితి గత 150 సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ లేదని, రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని అన్నారు.కృష్ణా, గోదావరి, మున్నేరు నదుల్లో ప్రస్తుతం ఆశించిన స్థాయిలో నీటి ప్రవాహం లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. చరిత్రలో బయ్యారం చెరువు నిండకపోవడం వంటి పరిస్థితి ఎప్పుడూ లేదని, ప్రస్తుతం బయ్యారం చెరువులో కూడా నీరు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. వచ్చే ఏడాది త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు.తాను ప్రజా జీవితంలోకి వచ్చిన ప్రారంభ రోజుల్లో వారానికి ఒకసారి నీటి సరఫరా జరిగేదని, ప్రస్తుతం ప్రతిరోజూ త్రాగునీరు అందించే స్థాయికి పరిస్థితులు మెరుగుపడ్డాయని మంత్రి అన్నారు. ప్రజలకు నీరు, రహదారులు, విద్యుత్, మౌళిక వసతులు కల్పించి అభివృద్ధిని వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు పచ్చదనం పెంపు ఎంతో ముఖ్యమని మంత్రి తెలిపారు. పచ్చదనం పెరిగితే వర్షపాతం కూడా మెరుగుపడుతుందని అన్నారు. ఈ ఏడాది అటవీ ప్రాంతాల్లోనే ఎక్కువగా వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు.పట్టణ ప్రాంతాల్లో ప్రజలు పచ్చదనం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఖమ్మం ప్రజలు స్తంభాద్రి స్తంభాద్రి ప్రకృతి వనం (వెలుగుమట్ల) అర్బన్ ఫారెస్ట్ వంటి పచ్చని ప్రాంతాలను కలిగి ఉండటం అదృష్టమని మంత్రి అన్నారు. పిల్లలను ఇలాంటి ప్రాంతాలకు తీసుకువచ్చి వివిధ రకాల చెట్లు, వాటి ఉపయోగాలను పరిచయం చేయాలని సూచించారు. ప్రస్తుత తరంలో అనేక రకాల చెట్లను గుర్తించలేని పరిస్థితి ఏర్పడుతోందని, పిల్లలకు ప్రకృతి, పర్యావరణంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధిలో మంచి మార్పు సాధ్యమవుతుందని మంత్రి అన్నారు. ప్రజల ఆరోగ్యానికి పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చగా ఉండటం ఎంతో అవసరమన్నారు. చెట్లు లేకపోతే ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బును ఆసుపత్రుల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ఎన్ని కోట్ల రూపాయల సంపద ఉన్నా పర్యావరణం ఆరోగ్యకరంగా లేకపోతే దాని వల్ల ప్రయోజనం ఉండదని మంత్రి అన్నారు. వన మహోత్సవ కార్యక్రమాల సమయంలో మాత్రమే మొక్కలు నాటకుండా ప్రతి ఒక్కరూ తమ జీవితంలో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ఒక అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణతోనే వ్యక్తిగతంగా, సమాజంగా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని మంత్రి కోరారు.

ప్రస్తుతం మనం చేస్తున్న పనులు భవిష్యత్ తరాలపై ప్రభావం చూపుతాయని, వారికి మెరుగైన పర్యావరణాన్ని అందించేందుకు మంచి పనులు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కును పిల్లలు, వృద్ధులు, వాకర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలతో ఆహ్లాదకరమైన రిక్రియేషన్ ప్రదేశంగా అభివృద్ధి చేయాలని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వృక్షప్రసాదాలు మంత్రి పంపిణీ చేశారు.అంతకుముందు మంత్రి వెలుగుమట్ల పార్క్ ను స్తంభాద్రి ప్రకృతి వనం గా నామకరణం, లోగోను ప్రారంభించారు. యూనియన్ బ్యాంక్ అందించిన బ్యాటరీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ దుర్గాప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, డిఆర్డీవో శ్రీరామ్, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్--పీజీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి...



- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- ఆగస్టు 30న 17,627 మంది అభ్యర్థులతో 56 కేంద్రాల్లో నీట్--పీజీ పరీక్ష
- ఎంపిక చేసిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతతో అభివృద్ధి చేసి 'బ్రాండ్ తెలంగాణ'ను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం,** ఆగస్టు 30న నిర్వహించనున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నీట్ పీజీ పరీక్ష ఏర్పాట్లు, పర్యాటక అభివృద్ధి పాలసీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం లోటు వర్షపాతం నమోదైందని, వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం సెప్టెంబర్ చివరి వరకు పెద్దగా వర్షాలు కురిసే అవకాశం లేదని, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పంటలు, సాగునీరు, త్రాగునీటి లభ్యత, తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17,627 మంది అభ్యర్థులు నీట్--పీజీ పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. అభ్యర్థులు నిర్దేశిత రిపోర్టింగ్ సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెలుతురు, వెంటిలేషన్ వంటి మౌళిక సదుపాయాలు సిద్ధంగా ఉండేలా ముందస్తు తనిఖీలు నిర్వహించాలని సీఎస్ సూచించారు. పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ కు తగిన ఏర్పాట్లు చేయడంతో పాటు అభ్యర్థుల గుర్తింపు, ఫ్రిస్కింగ్‌ను నిబంధనల ప్రకారం నిర్వహించాలని తెలిపారు.

మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ పరికరాలు, ఏఐ గ్లాసెస్, స్పై కెమెరాలు, తదితర నిషేధిత వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని, ప్రశ్నాపత్రాల భద్రత, గోప్యతకు పూర్తి రక్షణ కల్పించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్, నోడల్ అధికారుల ద్వారా పరీక్షా కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సంబంధిత శాఖల సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

తెలంగాణను దేశ, విదేశీ పర్యాటకులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా తీర్చిదిద్ది తెలంగాణను ప్రపంచస్థాయిలో బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యతా ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని తెలిపారు.

ప్రతి జిల్లాలోని ప్రత్యేక పర్యాటక ప్రాంతాల పరిధిలో ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక, వారసత్వ, ఎకో టూరిజం, హస్తకళలు, జల పర్యాటక ప్రాంతాలను గుర్తించి, వాటిని అనుసంధానిస్తూ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని సీఎస్ ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలకు రహదారులు, పార్కింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, శుభ్రత, సూచిక బోర్డులు, ఇతర సౌకర్యాలను కల్పించాలని సూచించారు. ప్రతి ప్రత్యేక పర్యాటక ప్రాంతానికి స్పష్టమైన అభివృద్ధి కార్యాచరణ, బాధ్యతలు, కాలపరిమితి రూపొందించి పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సీఎస్ సూచించారు. స్థానిక కళలు, హస్తకళలు, స్థానిక ఆహారం, సంస్కృతికి ప్రాధాన్యత నిస్తూ స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, హోమ్‌స్టేలు, స్థానిక గైడ్ సేవలను ప్రోత్సహించాలని తెలిపారు. పర్యాటక ప్రాంతాల సహజ, చారిత్రక ప్రత్యేకతలను కాపాడుతూ పర్యావరణ హితంగా అభివృద్ధి చేయాలని, ప్రతిజిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాలను ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.తెలంగాణ సంస్కృతి, కళలు, హస్తకళలు, చారిత్రక వారసత్వం, స్థానిక ఆహారం, పండుగలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడం ద్వారా తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని సీఎస్ తెలిపారు. ఫెయిర్లు, ఫెస్టివల్స్, వారసత్వ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి రాష్ట్ర ప్రత్యేకతను చాటాలని సూచించారు. సమగ్ర తెలంగాణ పర్యాటక పోర్టల్, కృత్రిమ మేధ ఆధారిత ప్రయాణ ప్రణాళికలు, రియల్‌టైమ్ డేటా వ్యవస్థల ద్వారా పర్యాటకులకు సులభతరమైన సేవలు అందించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, వ్యర్థ రహిత పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, పోలీస్, నీట్ పిజీ పరీక్ష సంబంధిత అధికారులు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలు జరుపుకోవాలి

- మత సామరస్యాన్ని కాపాడుతూ వేడుకలు నిర్వహించాలి
- శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సహకరించాలి
- పెద్దేముల్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి,ఆగస్టు 25:**మిలాద్-ఉన్-నబీ వేడుకలను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో, మత సామరస్యాన్ని కాపాడుతూ జరుపుకోవాలని పెద్దేముల్ ఎస్ఐ ఎం. ప్రశాంత్ వర్ధన్ సూచించారు.నేడు (బుధవారం ) నిర్వహించనున్న మిలాద్-ఉన్-నబీ వేడుకల సందర్భంగా మండల ప్రజలు పరస్పర సహకారంతో శాంతియుతంగా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా పెద్దేముల్ ఎస్ఐ ఎం. ప్రశాంత్ వర్ధన్ మాట్లాడుతూ.. పెద్దేముల్ మండల వ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పాటిస్తూ ఇతర మతాల మనోభావాలను గౌరవించాలని తెలిపారు.వేడుకల సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.మత సామరస్యం, సోదరభావం, శాంతియుత వాతావరణం కొనసాగించడంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ విజ్ఞప్తి చేశారు.పండుగను భక్తిశ్రద్ధలతో, సంతోషకర వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ తగిన చర్యలు చేపడుతుందని ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ తెలిపారు.

